# త్రిజట

## కట్టుకోలు సుబ్బారెడ్డి




ఆ రోజు శుక్రవారం నేనప్పుడే తలస్నానం చేసొస్తున్నాను. 'దయచేసి నా మాట వినండి! దయచేసి నా మాట వినండి' అని ఫోను నెమ్మదిగా చక్కని కంఠంతో అడుగుతోంది. ఈ మోడలు ఫోను, రింగులకు బదులుగా అలా అడుగుతుంది. ఆఫీసుకెళ్లే హడావుడిలో వున్న మురళి ఫోనెత్తాడు.

"హలో ఎవరండీ?" మురళి అడగటం వినిపిస్తోంది.

"..."

"ఏం పేరన్నారూ? పేరు మరోసారి చెప్పండి"

"..."

"ఆ పేరు కలవారెవరూ ఈ నంబరులో లేరండీ!" అన్నాడు మరో ఆలోచన లేకుండా!

మురళీకీ నాకు పెళ్లయ్యి సంవత్సరామూ..మేమిక్కడ కొత్తగా కాపురం పెట్టి మూడునెలలూ అయ్యింది.

"ఎవరు కావాలంట మురళీ" అన్నాను తల తుడుచుకుంటూ.

"ఏదో చిత్రంగా వుందా పేరు? త్రిఫలో, త్రిలింగో ఏదోననుకుంటా? అయినా మనుషులకలాటి పేర్లుంటాయా? అసలది త్రిఫలాయేనా? త్రిపురో? మేఘాలయోనా?" ఆ మాటంటుంటే నవ్వొచ్చిందనుకుంటా నవ్వుతున్నాడు.

ఒక్కక్షణం ఆలోచించి నేనేదో అనేలోగానే మరలా 'దయచేసి నా మాట వినండి' అన్నది ఫోను. ఎందుకు వినము బాబూ వింటాము. అని గొణుక్కుంటూ "ఛీ ఈ వాయిసు బాగోలేదు. 'అవంతీ' రేపోసారి గుర్తుచెయ్యి ఈ ఫోను మార్చేద్దాము" అంటూనే రిసీవరు తీసాడు.

"అవునండీ..ఈ నంబరే..మీరెవరండీ..ఆ..వుంది..అవంతీ నీకే.."

ఇక ఇప్పుడర్థమైంది. ఆ ఫోను చేసేదెవరో.."మురళీ, మంగళేనా మాట్లాడేదీ?" అంటూనే రిసీవరు దాదాపుగా లాక్కున్నాను.

"హలో ఎవరూ? 'గళం' నువ్వేనా మాట్లాడేదీ" అన్నానో లేదో కిలకిలా నవ్వు వినిపించింది. నాకానందం పెల్లుబికింది.

"ఏమే ఎన్నాళ్లయ్యిందే నీతో మాట్లాడీ" అని అంటూనే ఫోను మౌత్‌పీసు మూసి "మా ఫ్రెండు మంగళ" అన్నాను మురళీతో.

* * *

రాత్రి భోజనాలు చేస్తున్నాము.

"ప్రొద్దున అంత హ్యాపీగా మాట్లాడావు ఎవరా ఫ్రెండు?" అన్నాడు మురళి.

"మంగళ. చిన్నప్పట్నించీ మేమిద్దరమూ గాఢ స్నేహితులం. అంతకుముందు కూడా తనేనట ఫోను చేసింది. అలవాటులో పొరపాటుగా 'త్రిజట' అనడిగిందట. చాలా ఏళ్లుగా అది నన్నలాగే పిలుస్తుంది. నువ్వేమో త్రిపురో, మేఘాలయో అందన్నావు కదూ?" అన్నాను నవ్వుతూ.

"త్రిజట. అదేం పేరూ అలా వుంది?"

"చెప్పాలంటే దానికి చాలాకథే వుంది" అన్నాను.

"చెప్పవా..ప్లీజ్" అన్నాడు.

"గడ్డం పట్టుకొని అడుగు చెపుతానన్నాను" గోముగా.

గడ్డం పట్టుకోవటమేకాక పెరుగన్నం బుగ్గకు రాశాడు. చెప్పటం మొదలెట్టాను.

* * *

"సంపన్నులైన మా అమ్మమ్మా తాతయ్యావాళ్లకు మా అమ్మే ఏకైక సంతానం. మా తాతయ్యా అమ్మమ్మ మేమందరం కలిసే వుండేవాళ్లం. మా తాతగారి పేరు 'రవీంద్రనాథ ఠాగూరు'. ఈ పేరే మార్చి 'రవి' అని మా తమ్ముడికి పెట్టారట. చిన్నప్పటినుంచీ వాడు చాలా కొంటెవెధవ. ఎందుకనోగానీ మా తమ్ముడికీ నాకూ నాలుగైదేళ్ళు తేడా వుంది. మా అమ్మమ్మకు మా తమ్ముడంటే వల్లమాలిన గారబమూ ప్రేమానూ. వాడేదిజేస్తే అదే రైటు. వాడిని పేరుతో పిలిస్తే తాతగారిని పేరుతో పిలిచినట్లవుతుందన్న పాతకాలపు అలవాటుతో వాణ్ని పేరుతో పిలవదు. చిన్నా, మున్నా, కన్నా ఇలా పిలుస్తుంది. ఎప్పుడో అమావాస్యకో, పౌర్ణానికో వాడిమీద ప్రేమో కోపమో మరీ ఎక్కువైతే.."ఒరే మొగుడూ" అంటుంది.

చక్కగా రెండు జడలు వేయించుకొని పూలు పెట్టుకోవటమంటే నాకెంతో ఇష్టం. జడలంటే ఇష్టముండీ జడ వేసుకోవడం రానివాళ్లు వుంటారంటే నమ్మరేమో గానీ, నేనా తరగతిదాన్నే. అంతేకాదు, అమ్మమ్మా వాళ్లు బలవంతం చేస్తున్నారుకాబట్టి జడలేయించుకుంటున్నట్టుగా నటిస్తాను. నాకూ మా నాన్నకూ తప్పా మా ఇంట్లో, ఆఖరుకి మా తమ్ముడితో సహా అందరికీ జడలేయటం వచ్చు. ప్రతిరోజూ ఎవరో ఒకరు జడ వేస్తూ వుండబట్టి నా అంతట నేను జడేసుకోవలసిన అవసరం రాలేదు.

నా ఖర్మకొద్దీ ఎప్పుడైనా ఎవరికీ ఖాళీ లేక మా తమ్ముణ్ణి జడెయ్యమన్నానంటే వాడికి వాడి ఫీజిస్తే గానీ జడెయ్యడు. అమ్మమ్మ దగ్గర వాడు రకరకాల జడలెయ్యటం నేర్చుకున్నాడు. ఈతాకుల జడ, తేలుకొండి జడా, నాగుపాము జడా, నాలుగు మెలికల జడా, ఇలా రకరకాల జడలన్నీ నేర్చుకున్నాడు. ఏమాటకామాట జడ అందరితో పాటుగానూ, ఇంకా చెప్పాలంటే అందరికన్నా ఒక్క వీసం మెరుగ్గానూ వేస్తాడు.

ఇవ్వాళ జడ కొరడాలాగా వుంది. "ఎవరేశారమ్మడూ?" అని అమ్మమ్మ అడిగితే నాకు రోషమొచ్చి "నీ మొగుడేశాళ్లే" అని చెప్పి వాడికిదబ్బులిచ్చిన కసిని తగ్గించుకుంటాను.

అవును వాడయితేనే అలా వెయ్యగలడని అమ్మమ్మ కళ్లు మెరిపిస్తుంది.


తమ్ముడి చేత జడేయించుకోటా

నికి నాకేమీ అభ్యంతరం లేదు. వాడిచేత జడవేయించుకుంటే డబ్బివ్వాలన్నదే నా అభ్యంతరం. మామూలుగా ఎంత డబ్బు కావాలంటే అంత డబ్బిస్తాను. తీసుకోరా అంటే వినడు. అంతగా అయితే నీకెంత కావాలో చెప్పు నేనిస్తానంటాడు. అమ్మమ్మకూ తాతయ్యకూ పెన్షను డబ్బు రాగానే వీడికి పోకెట్‌మనీ ఇస్తారు. ఆ పోకెట్‌మనీ కాక ఇలా చాలా సంపాయిస్తాడు. తాతగారికి ఎప్పుడో పొద్దుబోయినాక సిగరెట్లు కావలసి వస్తాయి. ఆయన కాల్చే బ్రాండు వీడు స్టాకు పెట్టి వుంచుతాడు. రెట్టింపు రేటుకు ఆయనకు అమ్ముతాడు. అమ్మమ్మతోటీ తాతయ్య తోటీ డబ్బెట్టి పేకాటాడతాడీ వెధవ. బాగానే గెలుస్తాడనుకుంటా! నాకొళ్లు మండీ "ఒరే అమ్మమ్మవాళ్లు నీమీద గారాబం కొద్దీ పేకాటలో ఓడిపోతున్నారు తెలుసా?" అనంటే, "అలాగయితే మనిద్దరం పేకాడుదాము రా!" అని నన్ను సవాలు చేసాడు. నాకేమో ఆ ఆట బాగా రాదు. వీడైతే నిరంతరమూ తాతగారితోవుండి ఆడి ఆ ఆటలో మెళకువలు సంపాయించినట్టున్నాడు.

ఒకోసారేమో అమ్మమ్మ మీద మాంసం ముక్కలు పడవేస్తానని బెదిరిస్తాడు. ఒరే ఒరే మా నాయిన కదూ అలా దూరంగా వెళ్లరా అని అమ్మమ్మ బ్రతిమిలాడుతుంది. అలా చెయ్యకుండా వుండాలంటే ఎంతో కొంత లంచం కాజేస్తాడు.

నా ఖర్మకొద్దీ ఒకరోజు నేను నిద్ర లేచేటప్పటికే ఆలస్యమయింది. జడ లేయించుకోవాలి. అమ్మ అప్పటికే ఆఫీసు కెళ్లింది.

అమ్మమ్మేమో మడికట్టుకున్నాను. ఒక అరగంటాగితే వేస్తానంది. పనిమనిషివుంది గానీ అదీ నాలాటిదే! ఇంకా చెప్పాలంటే నాకంటే అన్యాయం. దానికి జడేసుకోవటం రాకా..జడేసే



వారు లేకా..ఆరునెలలకోసారి దేవుడి గుళ్లోకెళ్లి గుండు చేయించుకొస్తుంది.

తాతయ్య వేస్తాడు గానీ బాగా ఆలస్యం. చివరాఖరుకు తమ్ముడిచేత జడేయించుకోవటం తప్పలేదు. పరిస్థితి మొత్తం వాడితో చెప్పి "ఒరే తమ్మూ తొందరగా జడేసుకోవాలిరా..హెల్పు చేయవా" అనడిగాను.

"నా వంద రూపాయలు నాకిస్తేనే వేస్తా" నన్నాడు.

"వెధవా..చూడు నిన్నేం చేస్తానో" అంటూ కొట్టటానికి వెంటపడితే వాడు నాకు దొరక్కుండా తప్పించుకున్నాడు.

చేసేదిలేక వాడి షరతు కొప్పుకున్నా! ఇక వాడు తలకు నూనె రాయడం మొదలెట్టాడు. ఈ లోపుడ్రైవరు 'జేసుదా'సొచ్చాడు. అతని అసలు పేరేమిటో గానీ 'జేసుదాసు' పాటలంటే అతడికిష్టం గనుక అతణ్ణి జేసుదా

సంటాం.

"అబ్బాయిగారూ ఒంటి జడేయండి. తొరగా అయిపోతుం" దన్నాడు. ఒంటి జడ అనంగానే ఒంటె జడ, ఏనుగు జడా, సింహం జడా, పులి జడా, అన్న ఆలోచనలొచ్చి నవ్వొచ్చింది.

"నాదేముంది బాబూ ఎలా వెయ్యమంటే అలా వేస్తా" నన్నాడు వీడు.

"సరేరా తమ్మూ ఈ పూటకి ఒక్క జడేసెయ్యరా" అన్నాను సాలోచనగా.

చక చకా నూనెరాయటం పూర్తిచేసి ఒక్క జడేసేశాడు. నూనె చేతులతోనే డబ్బుకోసం చేతులు చాపాడు.

తమ్ముణ్ణి ఆట పట్టించాలన్న పంతంకొద్దీ "ఒరే తమ్మూ! రెండు జళ్లేస్తే వంద రూపాయలు కాబట్టీ నువ్వేసింది ఒక్క జడే గనుక ఇదిగో యాభైరూపాయలు" అని వాడి చేతిలో పెట్టి వాడు తేరుకునేలోగా పరుగెట్టుకెళ్లి కారెక్కాను. కారొక అరకిలోమీటరెళ్లిందో లేదో వాడు ఫోను చేసి "అక్కా చూస్కో నీ దగ్గర యాభై రూపాయలెలా వసూలు చెయ్యాలో నాకు తెలీదనుకున్నావా?" అని ఫోను పెట్టేశాడు.

సాయంత్రం నేను జాగింగు కెళ్లిరాగానే, "అమ్మాయిగారూ రవిబాబు మీ దగ్గర యాభై రూపాయలు తీసుకొని పెట్రోలు తెచ్చి ఆయన మోటారు సైకిల్లో పొయ్యమన్నారండీ" అని జేసుదాసొచ్చాడు.

"నాకు తెలుసు వాడి ట్రిక్కులన్నీ నేనివ్వను" పొమ్మన్నాను.

వంటింట్లో కెళ్లగానే..

"నువ్వు..తమ్ముడికి యాభై రూపాయలు బాకీ పడ్డావంట గదే?" అని అమ్మడిగింది. ఒహో వీడు ఈ రూటులోక్కూడా వచ్చాడన్న మాట అనుకున్నాను.

కాసేపయ్యాక తాతగారొచ్చి "అమ్మడూ నీ పోకెట్ మనీకని తమ్ముడి దగ్గర యాభైరూపాయలప్పు తీసుకున్నావంటగదా! పసివెధవ. వాడి దగ్గర మాత్రం ఎన్నని వుంటాయి! నన్నడగలేక పొయ్యావా?" అన్నారు.

నాకు కోపమొచ్చి "నేనేమీ తీసుకోలేదు" అని తాతగారితో గట్టిగా అరిచాను.

రాత్రి ఎనిమిదింటికి నాన్నగారు ఫోనుచేసి "అమ్మా..తమ్ముడికి ఇవ్వవలసిన డబ్బేదో ఇవ్వకుండా పేచీ పెట్టావా?" అనడిగారు.

నాకు ఉక్రోషమొచ్చి "అదికాదు నాన్నగారూ! వాడితో సగం పనే చేయించుకొని సగం ఫీజిస్తే వాడలా చెప్తున్నాడు" అన్నాను.

ఇక అమ్మమ్మయితే "ఏమే వాడి దగ్గర యాభై రూపాయలు లాక్కున్నావటగా? మగ నలుసని కూడా చూడకుండా వాడి దగ్గర డబ్బు లాక్కుంటావా? వెంటనే ఇస్తావా? ఇవ్వవా" అని మొదలెట్టింది.

ఎవరికైనా సర్దిచెప్పొచ్చుగానీ..తమ్ముడి విషయంలో అమ్మమ్మతో సర్దిచెప్పలేము.

ఇక తప్పక అమ్మమ్మని తీసుకొని తమ్ముడి గదికెళ్లి వాడికో మొట్టికాయేసి వాడి యాభై వాడికిచ్చాను. అక్కా చూశావా అని వాడు నవ్వాడు. వాడి నవ్వు చూసి అమ్మమ్మ నవ్వింది. వీళ్లిద్దరి నవ్వూ చూసి నాకూ నవ్వొచ్చింది.

ఇక వాడి గదిలో కాసేపు కూర్చొని షరతులు మాట్లాడుకున్నాం. ఒక జడేయించుకుంటే రేటు తగ్గాలని నేనూ, ఒక జడయినా రెండు జడలయినా, జుట్టంతటికీ నూనె రాయలికదా? వెంట్రుకలన్నీ సరిగా దువ్వాలికదా? ఇలా వాడి పనులు వాడు చెప్పాడు.

సహజంగానే మా అమ్మమ్మ వాడి పక్షాన నిలబడింది. రెండు జడలైతే వంద రూపాయలూ, ఒక జడైతే డబ్బైయ్యయిదు రూపాయలకు ఒడంబడిక చేసుకున్నాం.

ఆ తరువాత కొద్దిరోజులకే మంగళ పుట్టిన రోజు పార్టీకి పిలిచింది.

నాన్నగారు బ్యూటీ పార్లరుకు ఫోను చేసి అపాయింటుమెంటు తీసుకున్నారు. పార్లరులో హెయిరు డ్రెస్సరు ఫీజు వెయ్యి రూపాయలు చెప్పారు. "వెయ్యి రూపాయలెందుకే? దండుగ..మన




## అమీషా దశ తిరిగేనా?

**అమీషా పటేల్‌కి మళ్లీ మంచిరోజులు వస్తున్నట్టే వుంది. ఇటీవల కాలంలో బొత్తిగా సినిమాలు లేక నిరుత్సాహంలో వున్న ఆమెకి టాలీవుడ్ నుంచి 'పరమవీర చక్ర'లో అవకాశం వచ్చింది. అలాగే బాలీవుడ్ లోనూ ఓ సినిమాలో నటిస్తోంది. ఈ రెండు కాకుండా తాజాగా ఆమెకి టెన్నిస్ స్టార్ లియాండర్ పేస్ హీరోగా నటిస్తున్న హిందీ చిత్రంలో హీరోయిన్ చాన్స్ అమీషాని వరించిందిట. దీంతో అమీషా సంతోషంతో ఉబ్బితబ్బిబ్బవుతోంది. బాయ్‌ఫ్రెండ్ కనవ్ పురితో విడిపోయిన తర్వాత అమీషా సినీ కెరీర్ మీదే తన దృష్టి నిలిపిందన్నమాట.**

చిన్నాగాడి కప్పుజెప్పుండాపని, అంతగైతే నేనూ వాడికి హెల్ప రుగా వుంటాను" అంది అమ్మమ్మ.

నా ఫీజు రెండువేలన్నాడు వీడు. "అదేమిట్రా పార్లరువా డికి వెయ్యి రూపాయలే దండు గంది గదా అమ్మమ్మ" అని నేనంటే-

"అవునే పార్లరువాడికైతే దండుగ గానీ మన మున్నా కైతే దండుగకాదు" అంది అమ్మమ్మ వాడికంటే ముందే.




సరేనని నాన్నగారు రెండు వేలిచ్చారు. ఇక వాళ్లిద్దరూ బజారుకెళ్లి ఏవేవో తెచ్చారు.

మధ్యాహ్నం మూడుగంటలకు నన్ను డైనింగు టేబులుమీద కూర్చోబెట్టి ఏవేవో నా జుట్టుకు రాశారు. పిన్నులూ, తీగలూ పెట్టారు. స్ప్రేలు కొట్టారు. డ్రై చేశారు. నాకు విసుగొచ్చింది. దాని వెంట నిద్రొచ్చింది. కాసేపు కునికిపాట్లుపడ్డాను. "ఇక నావల్ల కాదురా మున్నా, నడుం లాగుతోంది" అని అమ్మమ్మా, "అదేమిట మ్మమ్మా అలా పక్క కల్లుతున్నావేంటే" అని తమ్ముడూ అనుకోవటం మగత నిద్రలో వినిపిస్తోంది. సరే ఎట్టకేలకు ఆరింటికి "అయిపోయింది. లే" అన్నారు. బిగుసుకుపోయిన అవయవాలు ఒక పట్టాన కదలలేదు. తీరా అద్దంలో చూద్దును కదా, మూడు జడలేసున్నాయి. ఉక్రోషంతో ఏడుపొచ్చింది. కోపంతో వాడి మొహం వంక చూస్తే వాడు మాత్రం ఆ అలసటలోనే విజయం సాధించిన వాడిలాగా ఆనందిస్తున్నాడు. అమ్మమ్మేమో తమ్ముడికి విక్టరీ గుర్తు చూపిస్తోంది. ఈలోపు పనమ్మాయి కాఫీ తెచ్చింది. అప్పుడు మరలా ఆ మూడు జడల వంక మూడుపక్కలా అద్దాలున్న డ్రెస్సింగు టేబులు వద్ద నుంచుని చూసుకున్నాను. సెంటరు జడ లావుగా పొడుగ్గా తక్కువ మెలికలతోటీ, ఆ వైపుదీ ఈ వైపుదీ సన్నగా కురచగా అనేక మెలికలతోటీ వున్నాయి. నిదానంగా ఆ జడలలో వున్న కళాత్మకత నాకు తెలియసాగింది. ఆ వైపునా ఈ వైపునా పిల్లపాములు పరుగులిడుతుంటే మధ్యలో తల్లిపాము తాపీగా నడుస్తున్నట్లుగా తీర్చిదిద్దాడు. తలమీది జుట్టుని పుట్టలాగా పేర్చాడు. పుట్టలోనుంచి మూడు పాములూ బయటకొస్తున్నాయా?! అనిపిస్తోంది.

చెప్పొద్దూ చాలా ముద్దుగా వుంది.

"ఒరే తమ్మూ చాలా బాగుందిరా" అంటూ వాడికొకక ముద్దిచ్చాను.

"అల్లాగైతే ఇంకొక వెయ్యివ్వవే అమ్మడూ" అంది అమ్మమ్మ.

ఆ స్టైలుకి 'త్రిజటా' స్టైలని పేరు పెట్టాడు.

నన్నూ నా హెయిరు స్టైలునూ చూడగానే మంగళతో సహా అందరూ నన్నభినందించారు. దాని బర్తుడే దగ్గర సెంటరు ఎట్రాక్షను నేనయ్యాను. ఇక వీడియోలకూ ఫ్లాష్ లైట్లకూ కొదవే లేదు. ఆ హెయిరుస్టైలూ అదీ ఎవరో కొమ్ములు తిరిగిన ప్రొఫెషనల్స్ చేశారనుకున్నారు. మా తమ్ముడేనంటే చాలామంది ఒకపట్టాన నమ్మలేదు. ఆ తరువాత మూడు జడలేసుకోవటం పెద్ద ఫ్యాషనయ్యింది. అదీ కథ.."

"ఓహో..అప్పటినుంచీ మీ ఫ్రెండు నిన్ను 'త్రిజటా' అని పిలిచేది..చూశావా ఎలా కనిపెట్టేశానో?!" అన్నాడు మురళి.

○

# టబు పెళ్లి?

ఎట్టకేలకి టబుకి పెళ్లి చేసుకోవాలనే ఆలోచన కలిగినట్టుగా వుంది. నలభయ్యేళ్ల ఈ హైదరాబాద్ అందగత్తెకి బాలీవుడ్‌లో అవకాశాలు చెప్పుకోదగినంతగా లేవిప్పుడు. ఒకటీ అరా తప్ప హీరోయిన్ చాన్సులేవీ రావడం లేదామె దగ్గరికి. అందుకనే పెళ్లి చేసుకుని సెటిలైపోదామని భావిస్తున్నట్టుగా వుంది. ఆమె అంటే ఇష్టపడుతున్న ఓ బిజినెస్ మాన్‌ని వచ్చే ఏడాది టబు వివాహం చేసుకోబోతున్నట్టు బాలీవుడ్ జనాల ఉవాచ.

